ఎస్పీకి వినతిని అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రహదారుల పనులు వేగవంతం

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో జాతీయ రహదారుల పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. రైల్వేలు, ఆర్అండ్‌బి, చిన్న నీటిపారుదల భూ సేకరణపై పలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ పనులను వారంలోపు పరిష్కరించుకోవాలన్నారు. భూ సమస్యలపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్ సంబంధిత ఆర్డీవో దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. కదిరి, రెడ్డివారి పల్లి గ్రామ ఆలయం వద్ద పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గాజుకుంట గ్రామ ఆలయం ఆర్ఎస్ఆర్ భూమి సమస్యలు పరిష్కరించాలని రహదారుల అధికారులను ఆదేశించారు. కదిరి కోర్టులో ఉన్న 16 ఎకరాల భూమి మండలాల వారీగా సంబంధిత అధికారులు జాబితాను సిద్ధం చేయాలన్నారు. బుక్కపట్నం మండలం సిద్దరాంపురం గ్రామ సిమ్లా నాయక్‌కు చెందిన భూమి ఎకరాలు రేపు లోపల తహశీల్దార్‌కు సమర్పించాలన్నారు. ప్యాకేజీ ఒకటిలో సర్వే నెంబరు 1026 - రెండులో వేలూరి వెంకటరమణ భూమిని అధికారులు తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పీడీ అశోక్ రెడ్డి, డీఈ గిడ్డయ్య, హైవే మేనేజరు ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూ సేకరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కారాగారాలు...!

కార్పొరేట్ విద్యా సంస్థలు కారాగారాలుగా మారాయి. జైళ్లలో ఉన్న నిందితులకైనా కొంత స్వేచ్ఛ ఉంటుందేమోగాని... కార్పొరేట్ విద్యార్థులకు ఆమాత్రం కూడా ఉండడం లేదు. విద్యార్థులను ఫీజులు దండుకునే యంత్రాలుగా యాజమాన్యాలు చూస్తున్నాయి. ఏ మాత్రం ఫీజు చెల్లించడం ఆలస్యమైన ఆయా విద్యార్థులకు సిబ్బంది చేత నరకం చూపిస్తున్నాయి. వివిధ రూపాల్లో బహిరంగంగా అవమానాలకు గురి చేస్తున్నారు. ఇలా అవమానకర క్షోభను తట్టుకోలేని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఏటా చోటు చేసుకుంటేనే ఉన్నాయి. తాజాగా అనంతపురం నారాయణ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఫీ'జులం'కు బలయ్యాడు.

- విద్యార్థులకు ఫీజుల వేధింపులు
- విద్యాసంస్థల్లో మానసిక క్షోభ
- కళాశాలల్లోనే తనువు చాలిస్తున్న యువత
- తాజాగా నారాయణ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఫీజుల వేధింపుతో చరణ్ ఆత్మహత్య

శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం గ్రామీణ ప్రాంతానికి చెందన చరణ్ తల్లిదండ్రులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తమలాగా కష్టాలు పడకుండా తమ పిల్లాడికి మంచి భవిష్యత్ ఇవ్వాలన్న లక్ష్యంతో అనంతపురంలోని కార్పొరేట్ విద్యా సంస్థ నారాయణలో చేర్పించారు. ఫీజు సకాలంలో చెల్లించడంలో జాప్యం జరిగింది. చెల్లిస్తామని గడువు అడిగారు. దయలేని యజమాన్యం చరణ్‌ను బయట నిలబెట్టడంతోపాటు అవమానకరంగా మాట్లాడారు. గురువారం ఉదయం కళాశాలలో తోటి విద్యార్థుల మధ్య జరిగిన ఈ అవమానాన్ని తట్టుకోలేక తరగతి గది నుంచి విద్యార్థి బయటకొచ్చి మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంత జరిగినా యాజమాన్యం కనికరం చూపలేదు. విద్యార్థి ఆత్మహత్య ఫీజు కోసం కాదని తల్లిదండ్రులను మోసం చేసే ప్రయత్నం చేయడం గమనార్హం. వ్యక్తిగత సమస్యలతోచనిపోయినట్టు చూపించి తమకు న్యాయపరమైన ఇబ్బందులు కలుగకుండా చూసుకునే కుట్రకు తెరలేపడం శోచనీయం.

రూ.6 వేల కోసం భవ్యశ్రీ ఆత్మహత్యాయత్నం

ఇదే నారాయణ విద్యాసంస్థలో గతేడాది భవ్యశ్రీ అనే విద్యార్థి కళాశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. తల్లిదండ్రులు వలస కార్మికులుగానున్న భవ్యశ్రీ కుటుంబం ఆరు వేలు ఫీజు కట్టడంలో జాప్యం జరిగింది. ఫీజు కోసం కళాశాల యాజమాన్యం వేధింపులతో భవ్యశ్రీ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ ప్రమాదంలో విద్యార్థికి ప్రాణాపాయం తప్పినా వెన్నెముక విరిగి ఆసుపత్రిలో చేరింది. వైద్య చికిత్సకు తల్లిదండ్రులకు రూ.13 లక్షలు ఖర్చు అయ్యింది. ఈ ఘటనతో భవ్యశ్రీ భవిష్యత్ అంధకారమయంగా మారింది. వెన్నెముక దెబ్బతినడంతో మంచానికే పరిమితమైంది.

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల కోసం ఇలా అనేక ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది. ఈ కార్పొరేట్ కళాశాలల్లోనే వసతి గృహాల్లో కనీస వసతుల్లేవని ఎస్ఎఫ్ఐ గత వారంలో అనంత కలెక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆర్ఐఒను కలెక్టర్ ఆదేశించారు. సదరు ఆర్ఐఒ ముందస్తుగా సమాచారమిచ్చి తనిఖీకి వెళ్లారు. తనిఖీల సమయంలో యాజమాన్యం అంతా బాగుందని చెప్పాలని విద్యార్థులపై ఒత్తిడి తేవడంతో అంతా బాగుందని సదరు అధికారి నివేదిక సమర్పించినట్టు సమాచారం. ఫీజు కట్టకున్నా విద్యార్థులకు వేదింపులకు గురి చేయకూడదని ప్రభుత్వం ఒకవైపు చెబుతున్నా ఆచరణలో మాత్రం కార్పొరేట్ విద్యా సంస్థలు పెడచెవిన పెడుతున్నాయి. ఫీజు కట్టని విద్యార్థులను తోటి విద్యార్థుల ఎదుటే అవమానాలకు గురి చేస్తున్నారు. ఇవి తట్టుకోలేని వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

విద్యార్థి చైతన్య (ఫైల్‌ఫొటో)

గురువారం నాడు అనంతపురం నారాయణ కళాశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థి చైతన్య (ఫొటో దృశ్యాలు)

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారాయణ యాజమన్యాంపై కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ ఫీజు చెల్లించలేదని ఒత్తిడి చేయడంతోపాటు, అవమానించే విధంగా సిబ్బంది మాట్లాడడంతోనే విద్యార్థి చైతన్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. తక్షణం కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఈ ఘటనపై అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడం విచారకరమన్నారు. ఘటన జరిగినా అటువైపు కూడా ఆర్ఐఒ కన్నెత్తి చూడలేదన్నారు. ఆర్ఐఒ వెంటనే స్పందించి నారాయణ విద్యా సంస్థలపై ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆర్ఐఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పద్మ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, విఎన్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధు, ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ సాకే హరి, ఓసి విద్యార్థి సంఘం నాయకులు బుగ్ర జయవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు, నాయకులు గిరి పాల్గొన్నారు.

నారాయణ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

కేసులను ఎత్తేయండి

ఎస్పీని కోరిన యుటిఎఫ్ నాయకులు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ చేతన్

ప్రజాశక్తి- పుట్టపర్తి రూరల్

సిపిఎస్ రద్దు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2022లో ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన నేపథ్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులపై నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు యుటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శులు లక్ష్మినారాయణ, నారాయణస్వామి ఎస్పీ వి.రత్నను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరసన చేపట్టిన నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులపై శ్రీసత్యసాయి జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయన్నారు. హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపన నేపథ్యంలో కేసులు నమోదు చేయడం భావ్యం కాదని, పరిశీలించి వాటన్నింటినీ ఎత్తేయాలని కోరారు. వీటిపై ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటికే ఈ అంశాలను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లామని త్వరలోనే ప్రభుత్వం ఆదేశాల మేరకు కేసులు ఎత్తివేసేందుకు తన వంతుగా కషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రవీంద్రనాథ్, రామంజినేయులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : మంత్రి సవిత

పెనుకొండ : హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రాణాంతకం అని రాష్ట్ర బిసి సంక్షేమం,చేనేత,జౌళి శాఖా మంత్రి సవిత తెలిపారు. గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి దర్గా సర్కిల్ వరకు మంత్రి సవిత,డిటిఓ కరుణసాగర్ రెడ్డి,సిఐ రాఘవన్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జయశ్రీ,ఎఎంవిఐ ఉదయ్ కుమార్ నాయుడు, ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీసులు పాల్గొన్నారు.

చెరువుల్లో వేసిన చెత్త తొలిగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

చెరువు కట్ట వద్ద వేసిన చెత్తను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలకేంద్రంలోని చెరువులో వేసిన చెత్తను తొలగించే చర్యలను అధికారులు గురువారం చేపట్టారు. 'పేరుకే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' అనే శీర్షికన గురువారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి ఉన్నత స్థాయి అధికారులు స్పందించారు. ఈ మేరకు డిఎల్‌పిఒ శివనారాయణ రెడ్డి చెరువులలో డంప్ చేసిన చెత్తను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బైరే కుంట చెరువు, చిలమత్తూరు చెరువులలో చెత్త వేసిన ప్రాంతాలను, మండల కేంద్రంలోని చెత్త కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ను సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెండు రోజులలో చెరువులలో డంప్‌గా ఉన్న మొత్తం చెత్తను తొలిగించాలని ఆదేశించారు. చెత్తను సంపదగా మార్చాల్సిన బాధ్యత కార్యదర్శి తీసుకోవాలలన్నారు. యుద్ధ ప్రాతిపదికన చెత్తను తొలిగించాలని ఈవోఆర్డీని ఆదేశించారు. అలాగే చెత్తను డంప్ చేసేందుకు ఓ ప్రభుత్వ స్థలాన్ని తహశీల్దార్ ద్వార సేకరించి శాశ్వత పరిష్కారం చూపుతామని డిఎల్‌పిఒ శివనారాయణ రెడ్డి ప్రజాశక్తికి తెలిపారు. కోళ్ల వ్యర్థాలను చెరువులో వేస్తున్న వారికి నోటీసులు ఇవ్వాలని వారు వ్యర్థాలను చెరువుల్లో వేయకుండా పంచాయతీ కార్మికులే ఆ వ్యర్థాలను సేకరించి ఒక చోట డంప్ చేసి పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ఈవోఆర్డీ ప్రభుదాస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ బిల్ కలెక్టర్ మురళీధర్ స్వామి, పంచాయతీ మేస్రీ గౌస్ లాజం తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురులపై చర్యలేవీ..?

ప్రజాశక్తి-హిందూపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధికార పార్టీ నాయకులు పట్టణ సమీపంలో ఉన్నా పెన్నా, జయమంగళి నదుల నుండి అక్రమంగా ఇసుకను తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. వీరిపై చర్యలేవీ అని ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జై భీమ్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊటకూరు నాగరాజు, ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ప్రతి రోజు ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా పక్క రాష్ట్రలకు తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై జై భీమ్ పార్టీ రాష్ట్ర నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ న్యాయవాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అక్రమ ఇసుక రవాణ జరగడం లేదని వాదనను వినపించడం విడ్డురంగా ఉందన్నారు. దర్గాగా పోలీస్ స్టేషన్ల ఎదుటే అక్రమంగా ఇసుకను తరలిస్తున్నప్పటికి అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో దళిత సమాఖ్య నాయకులు నారాయణ, రవికుమార్, శివ గోపాల్, వెంకటేశులు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్ర ఆశయాలను కొనసాగిస్తాం

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

పరిటాల రవి మృతిచెంది 20 సంవత్సరాలైనా ఆయన నేటికీ అభిమానుల గుండెల్లో ఉన్నారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజు జరిగే పరిటాల రవి 20వ వర్ధంతికి పెద్ద ఎత్తున తరలిరావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం వర్ధంతికి సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్నాటక రాష్ట్రాల నుంచి అభిమానులు తరలి రానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అభిమానులు, కార్యకర్తలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో భద్రత, వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. మరోవైపు పరిటాల ఘాట్ ను వివిధ రకాల పూలతో అందంగా మార్చేశారు. నిమ్మలకుంట కళాకారుల చేత తోలు బొమ్మలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ధర్మవరం రూరల్ నాయకులు చిగిచెర్ల ఓబిరెడ్డి, చింతలపల్లి మహేష్ చౌదరి, విజయ్ చౌదరి, సీతారాంపల్లి తాతిరెడ్డి, ఉప్పునేసిన పల్లి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దళితుడిపై దాడి.. నిందితులను కఠినంగా శిక్షించాలి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎంవి. రమణ

ప్రజా శక్తి - గోరంట్ల రూరల్

మండలంలోని నార్సంపల్లికి చెందిన దళితుడు ఆంజనేయులుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎంవి. రమణ డిమాండ్ చేశారు. దళిత ఆంజనేయులు బిసి అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కారణంతో జీపులో కొట్టుకుంటూ తీసుకుని వచ్చి గ్రామ నడిబొడ్డున విద్యుత్‌స్తంభానికి కట్టివేసి విచక్షణ రహితంగా దాడి చేసిన విషయం తెలుసుకున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎంవి. రమణ, భవన నిర్మాణ కార్మిక సంఘం పెనుగొండ డివిజన్ కార్యదర్శి కొండా వెంకటేష్ గోరంట్ల సిపిఎం నాయకులు ఆంజనేయులు తదితరులు గురువారం బాధితుడిని పరిమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతున్నాయన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయితో ప్రేమిస్తే అగ్రకుల పెత్తందారులైన లక్ష్మినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మిగిలిన సామాజిక వర్గానికి చెందిన ఎనిమిది మంది కలిసి పేడ కలిపినీటిని మనిషి పై పోసి అవమాన పరుస్తూ చేసిన దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేవారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చట్టం ముందు అందరూ సమానమే

ప్రజాశక్తి-హిందూపురం

తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని, చట్టం ముందు అందరూ సమానమే అని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక ఉపకారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం నిందితులతో మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిందితులు డబ్బులు వెచ్చించి న్యాయవాదులను ఏర్పాటు చేసుకో లేకపోతే ప్రభుత్వమే ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని తెలిపారు. అలాంటి నిందితులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, నరసింహమూర్తి, రవికుమార్, హఫ్సా, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్

పనులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

పరిహారం కోసం సోలార్ పనుల అడ్డగింత

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండల పరిధిలోని పెడబల్లి గ్రామంలో షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సోలార్ పనులను అదే గ్రామానికి చెందిన మంజుల వెంకటరమణ అతని భార్య ప్రమీలతో కలిసి గురువారం అడ్డుకున్నారు. సోలార్ నిర్మాణం చేస్తున్న భూమిలో తమకు ఒక భాగం రావాల్సివుందని,ఆ భూమికి తమకు పరిహారం అందలేదని బాధితుడు వాపోయాడు. సోలార్ నిర్మాణం చేపడుతున్న భూములకు ఇప్పటికే పరిహారం అందించామని కాంట్రాక్టర్ హరీష్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని మంజుల వెంకటరమణ, అతని కుటుంబసభ్యులు ఈసందర్భంగా కోరుతున్నారు.

నల్లచెరువు సర్పంచికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - నల్లచెరువు

నల్లచెరువు పంచాయతీ సర్పంచి పంచరత్నమ్మ జాతీయ అవార్డుకి ఎంపికైనట్లు డిఎల్‌పిఒ అంజన్న తెలిపారు ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగే సభకు ఆమెకు ఆహ్వానం అందిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషికి ప్రభుత్వం ఏడాదికి ఒకసారి ఇచ్చే ఈ అవార్డుకు ఈమె ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల మన్నలను పొందిన సర్పంచి పంచరత్నమ్మకు ఈ అవార్డును ఈనెల 26వ రాష్ట్రపతి చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.సర్పంచి అవార్డుకు ఎంపిక అవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచి పంచరత్నమ్మ

ప్రజాశక్తి
www.prajasakti.com

అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

ప్రజాశక్తి - కొత్తచెరువు

2025 – 26 సంవత్సరానికి గాను అభివృద్ధి ప్రణాళికలపై మండలకేంద్రంలో కొత్తచెరువు సర్పంచి రాధ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నటరాజు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా వాటి పనులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిటాల వర్ధంతి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి -చెన్నేకొత్తపల్లి

పరిటాల రవి వర్ధంతి నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత గురువారం ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్‌తో చర్చించారు. హేమంత్‌కుమార్ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటాపురంలోని ఆమె నివాసంలో కలిసి పలు అంశాల పై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక.. ధర్మవరం సబ్ డివిజన్ లో శాంతి భద్రతలు బాగున్నాయన్నారు. సబ్ డివిజన్‌లోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పార్టీలకతీతంగా పని చేసి శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - లేపాక్షి

మండలంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని ఎంపిపి నాగరత్నమ్మ కోరారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ నరసింహ మూర్తి, తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి పెనుకొండ

మండలంలోని ఎర్రమంచిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 1600 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ, 125 పశువులకు వాక్సినేషన్, 32 అనారోగ్యంగా ఉన్న పశువులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీ శ్రీరాములు, పశు వైద్య సిబ్బంది ఎల్ఎస్ఎ శివప్రసాద్, మహేష్, పశుసంచార వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు, గొర్రెల కాపర్లు సద్వినియోగం- చేసుకోవాలని బత్తలపల్లి ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తంబాపురం పంచాయతీలోనూ, పోట్లమర్రి పంచాయతీలోని వేల్పుమడుగు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పశువైద్యాధికారి గుర్నాథరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సురేష్ నాయర్, మారుతి, సాయి, మురళి, తిరుపతయ్య, పశువైద్య, సహాయకులు, గోపాలమిత్రులు, పాడిరైతులు పాల్గొన్నారు.

'పది' ఉత్తీర్ణత పెంచాలి

ప్రజాశక్తి - నంబులపూలకుంట

పదోతరగతి పరీక్షల్లో స్థానిక కెజిబివి విద్యార్థినుల ఉత్తీర్ణశాతం పెంచాలని జిల్లా జిసిడిఒ సంపూర్ణ కోరారు. ఈ మేరకు ఆమె గురువారం స్థానిక కెజిబివిని తనిఖీ చేశారు. విద్యాబోధనపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ హసీనా రూప, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఈ నెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే పరేడ్ కు వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన ఎన్.సి.సి., స్కౌట్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు పట్టణంలోని చిన్మయ విద్యాలయ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీన ప్రారంభమైన శిక్షణ శుక్రవారంతో ముగియనుంది. ఆయా విభాగాల విద్యార్థులు పెరేడ్‌లో అనుసరించాల్సిన విధివిధానాలపై హెడ్ కానిస్టేబుళ్లు బొమ్మన ప్రసాద్, ఇక్బాల్ శిక్షణ ఇస్తున్నారు. వివిధ సంస్థల నుండి ఎంపికైన 128 మంది విద్యార్థులకు మాస్ డ్రిల్ తదితర అంశాలపై సూచనలు ఇస్తున్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

రూరల్ పరిధిలో ఉన్న ఆటో, వ్యాను, టాక్సీ తదితరుల వాహనాల డ్రైవర్లు నిబంధనలు పాటించాలని రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లు, మోటర్ బైక్ రైడర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-హిందూపురం

గర్భాశయ క్యాన్సర్ పై హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్ డిప్లమో కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. కళాశాలలో ఉన్న విద్యార్థులు, మహిళా అధ్యాపకులకు శ్రీ సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అనూష రెడ్డి గర్భాశయ క్యాన్సర్ అవగాహన, నివారణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్, కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులకు కరెంటు కష్టాలు రానివ్వం : మంత్రి సవిత

రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

రైతులకు కరెంటు కష్టాలు రానివ్వమని చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని మంత్రి సవిత అన్నారు. గురువారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 92 ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మంత్రి సవిత రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలు ఉంటే తక్షణం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పరిష్కరించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకుల ఒత్తిడితో కేవలం వైసీపీ సానుభూతి పరులకు మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్లు అందించే వారిని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా రెండు సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని మరో మూడు సబ్ స్టేషన్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 9 గంటలు నాణ్యత మైన విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ : రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉద్యోగాలు కల్పించాలన్నదే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాంపురంలో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. రాంపురంలో ఎంజేపీ స్కూల్ కు శాశ్వత భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే స్థలం గుర్తించామని, నిధులు మంజూరు విషయమై సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామని చెప్పారు. అదే విధంగా పెనుకొండలో కెజిబివి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచే పూల బొకేలు, పూల దండలు తీసుకురావొద్దని, విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు ఇవ్వాలని సూచించారన్నారు. ఆయన బాటలోనే తాను కూడా పూల బొకేలు, పూల దండలకు బదులు పుస్తకాలు, పెన్నులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలా సేకరించిన పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంపురం సర్పంచి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, మాజీ ఎంపీపీ కేశ వయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లలో అవినీతిపై విచారణ జరిపించాలి

నిరసనలో జెఎసి నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి డివిజన్ పరిధిలోని బీసీ హాస్టళ్లలో జరుగుతున్న అవినీతిపై విచారణకు ఆదేశించాలని అఖిల పక్ష విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా కదిరి డివిజన్‌లోని హాస్టళ్లలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం పెట్టలేదన్నారు. నాశిరకమైన భోజనం పెడుతూ విద్యార్థుల కడుపు కొడుతున్నారన్నారు. స్థానిక డివిజన్ అధికారి విచారణ పేరుతో వార్డెన్ లకు చుక్కలు చూపిస్తూ నెలనెలా మామూళ్ల వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. ఎదురు తిరుగుతున్న వార్డెన్లను, వర్కర్లను కులం పేరుతో దూషించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఆయన సంపాదించిన ఆస్తులు, బ్యాంక్ బ్యాలెన్సుపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర, జిల్లా ఇన్‌ఛార్జి మహేంద్ర రాజు, వైఎస్ఆర్ఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చేనేత సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

జిల్లాలోని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని చేనేతసంఘం జిల్లా నాయకులు విమర్శించారు. ఈ మేరకు గురువారం ధర్మవరంలోని సిపిఎంకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేనేత సంఘం జిల్లా నాయకులు ముసుగు హరి కుమార్, ఎస్ ఎచ్ బాషా వెంకటస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడారు. చేనేత పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో పడిందన్నారు. దీంతో చేనేత కార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలకు బలవుతున్నారన్నారు. కార్మికులకు ఉచితంగా 200 యూనిట్లు కరెంటు, నేతన్న నేస్తం వంటి పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సహకార సంఘాల రుణాలను మాఫీ చేయాలని, చేనేతలకు కేటాయించిన పదకొండు రకాల రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ధర్మవరంలో చేనేత ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాలపై శుక్రవారం పుట్టపర్తి సీరికల్చర్ ఏడీ కి వినతి పత్రం అందజేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా నాయకులు హరికుమార్, వెంకటస్వామి, రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆలకుంట మారుతి, ఎల్, ఆదినారాయణ, అయూబ్ ఖాన్, జె వి రమణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఆశ, సంతోషం, మార్పు అందరికీ అవసరం

సమావేశంలో పాల్గొన్న ఆర్డీటీ ప్రతినిధులు, తదితరులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

తోటి వారికి సహాయపడే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరిలోనూ ఆశ, సంతోషం, మార్పు ఉండాలన్నదే సంస్థ లక్ష్యమని ఆర్డీటి అసోషియేట్ డైరెక్టర్ సిస్టర్ అన్నే ఫెర్రర్ పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ రిలే అల్ట్రా మారథాన్ పరుగు ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా అన్నేఫెర్రర్, మహిళా సాధికారిత డైరెక్టర్ విశాలా ఫెర్రర్, మారథాన్ రన్ పౌండర్ జువాన్ మానువెల్, స్పెయిన్లో ఆర్డీటీ నిర్వహకులు మయూనెలూథ్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాలా చోట్ల కొన్నికొన్ని ఆందోళనలు, యుద్ధాలు వింటున్నామని, ఇప్పుడు మంచి అనేది బయటకురావడానికి సమయం వచ్చిందని అన్నారు. అందరం ఐక్యమత్యంగా ఉండటానికి ఇది ఒక మంచి తరుణమన్నారు. జిల్లా మారథాన్ వల్ల ఆ సంతోషం వచ్చిందన్నారు. అల్ట్రా మారథాన్ పరుగును జిల్లాలో చేపడుతున్న జువాన్ మానువెల్ అభినందనీయులన్నారు. మారథాన్ రన్లో స్పెయిన్ దేశస్తులు, ఇండియాకు చెందినవారు మొత్తం 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ సీబా, సంస్థ డైరెక్టర్లు సాగరమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, సాయిక్రిష్ణ, దాదా. భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, రామేశ్వరి, ఎటిఎల్ రుక్మాంగద, సంజీవరెడ్డి, క్రిష్ణ. బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి సిబ్బందితో పాటు స్పానిస్ బందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఆర్డీటీ అసోసియేట్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్

సమస్యలపై 28న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా నెలకొన్న దళిత, బడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న తెలిపారు. ఈ మేరకు ఆయన జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ఈనెల 8 నుంచి 27 వరకు సమస్యను గుర్తించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు తక్షణం పనిముట్లు ఇవ్వాలని రోజు కూలి 400 వందల రూపాయలు ఇచ్చి 150 రోజులు పని దినాలు ఏడాది పాటు కల్పించాలని డిమాండ్ చేశారు. దళితుల కాలనీవాసులకు శ్మశాన వాటిక కు భూ కేటాయింపులు చేయాలని, ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు టి. స్వర్ణలత, కురుబ రమాదేవి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి మడకశిర

రాష్ట్రానికి పెట్టుబడుల తేవడమే లక్ష్యంగా లోకేష్ దావోస్ పర్యటన కొనసాగుతోందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. వివిధ కంపెనీల అధినేతలతో లోకేష్ భేటీ అవుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్లు , గణేష్, కుమారస్వామి, లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప, మాజీ ఎంపీపీలు మీనాక్షి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కటింగ్ కార్యక్రమంలో నాయకులు

గోరంట్ల ఘటనపై చట్టప్రకారం వ్యవహరిస్తాం : ఎస్పీ

ప్రజాశక్తి-పెనుకొండ

గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామంలో ఒక ప్రేమ వ్యవహారంలో జరిగిన సంఘటనపై చట్ట ప్రకారం వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వి .రత్న తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ పెనుకొండ డీఎస్పీ కార్యాలయంలో ఇరు కుటుంబాలతో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. దాడికి దారి తీసిన కారణాలను పోలీస్ అధికారులతో ఆరాతీశారు. గ్రామానికి చెందిన అమ్మాయి అబ్బాయిలు ప్రేమ వ్యవహారం విషయంపై విచారించారు. మైనరైన అమ్మాయిని అబ్బాయి మూడు రోజుల క్రితం తీసుకొని మరో ప్రాంతానికి వెళ్లాడు. అమ్మాయి తరపున బంధువులు మరికొందరు గ్రామస్తులు వారి ఆచూకీ కనుక్కొని ఇద్దరినీ గ్రామానికి తీసుకొచ్చారు. అమ్మాయిని తీసుకెళ్లారన్న ఆక్రోషంతో అమ్మాయి బంధువులు, కొందరు గ్రామస్తులు కలిసి అబ్బాయిని స్తంభానికి కట్టివేసి కొట్టడంతో పాటు మొహంపై పేడ నీళ్ల చల్లి చెప్పులతో దాడి చేశారు. ఈ సంఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్ గా పరిగణించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి రెండు కుటుంబాలకు రక్షణ కల్పిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు. మైనరైన అమ్మాయిని తీసుకెళ్లిన అబ్బాయిపై పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు, అబ్బాయి పై దాడి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ శేఖర్ తెలిపారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్పీ

పేదల భూములు తీసుకోవద్దు..

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజా ప్రయోజనం పేరుతో పేద రైతుల భూములు తీసుకోవద్దని బహుజన చైతన్య వేదిక సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు ఆర్డీవో సువర్ణకు గురువారం పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోరంట్ల మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామంలోని రెండు దళిత కుటుంబాలు, ఒక వడ్డెర కుటుంబానికి చెందిన 6 ఎకరాల వ్యవసాయ భూమిని నివాస సముదాయాలకు కేటాయించడం సరికాదన్నారు. వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్న వారి కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, వారికి ఎలాంటి పరిహారం అందించకుండా భూములు తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. తాము ఆ గ్రామాలకు వెళ్లి వ్యవసాయ భూములను పరిశీలించామన్నారు. హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, బహుజన చైతన్య వేదిక, బిస్సానిపల్లి రామాంజినప్ప, డివిఎంసి మెంబర్, గౌరవ అధ్యక్షులు బహుజన చైతన్య వేదిక రైతులతో కలిసి రైతుల సమస్యలను వివరించారు. అనంతరం ఆమెకు వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన ఆర్డీవో సువర్ణ విషయాన్ని కలెక్టర్ దీప్తికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, పసుల బాబు, రవికుమార్, సభ్యులు రాజు ఎర్రబల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మడకశిర

రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే, ఆసుపత్రి కమిటీ చైర్మన్ ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని వైద్య విధాన పరిషత్‌లో ఆసుపత్రి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, సూపరింటెండెంట్ శశిరేఖ, డాక్టర్లు దివాకర్, కమిటీ మెంబర్లు, డాక్టర్ కష్ణమూర్తి, మంజునాథ్, మారుతి రెడ్డి, అశ్వర్థ నారాయణ, కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, గణేష్, కుమారస్వామి, మదన కుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

ముదిగుబ్బలో చోరీ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని చెలిమిబావి వీధిలో గురువారం ఉదయం చోరీ జరిగింది. ఈ చోరీలో 3 తులాల బంగారం, రూ. 80 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు బత్తల గాయత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు క్లూజ్ టీం బృందాన్ని రప్పించి విచారణ చేపట్టారు. గాయత్రి పుట్టింటికి, భర్త విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఈ చోరీ జరిగిందని వారు తెలిపారు. తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

పట్టణంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నార్పల మండలం గూగూడు గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి, ఆయన భార్య శివ జ్యోతి తీవ్రంగా గాయపడ్డారు. వీరు తమ ద్విచక్రవాహనంలో రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా పట్టణంలోనిసబ్ జైల్ పెట్రోల్ బంక్ వద్ద మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో దంపతులకు గాయాలు అయ్యాయి.

కర్నాటక మద్యాన్ని విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

కర్నాటక మద్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ నాగరాజు హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని పలు మద్యం దుకాణాలను, దాబాలను తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కల్తీ మద్యం అడ్డుకట్ట వేయడమే కాక కర్నాటక మద్యం విక్రయాలను చేస్తున్నవారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మద్యం దుకాణదారులకు పలు సూచనలు చేవారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఉమా మనోహర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఖరీఫ్ సీజన్ లో వర్షాధార పంటగా సాగు చేసిన కంది పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలను నిర్వహించి దిగుబడులను అంచనా వేశారు. గురువారం మండలంలోని గరిశలపల్లి, మాల్యవంతం గ్రామాల్లో సాగు చేసిన కంది పంటలో ఏఓ ఓబిరెడ్డి, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ ఆధ్వర్యంలో అధికారులు పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రవి, వీఎస్ఏ లావణ్యలత, ఏఈవో శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్లు మంజునాథ్, శ్రీనివాసులు పలువురు రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - లేపాక్షి

ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ సౌజన్యలక్ష్మి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి బూత్‌లోను ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అదేవిదంగా ఓటు హక్కు పైన అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ కుమార్ రెడ్డి, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటిద్దాం

ప్రజాశక్తి - నల్లచెరువు

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో బాగంగా మండలకేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిఒ వరప్రసాద్, ఎస్ఐ మక్బూల్‌బాషా ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి గీతా మందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, మినీ బస్సు డ్రైవర్లు, యూనియన్ సంఘం నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

వంటగది ఏర్పాటుకు సాయం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని వడ్డిపేట ప్రాథమిక పాఠశాల వంటగది ఏర్పాటుకు టిడిపి నాయకులు సాయం చేశారు. ఆపార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మల మనోహర్, టిడిపి నాయకుడు ఉత్తమ నాయుడు తమ సొంత నిధులతో వంటగదికి రేకుల షెడ్‌ను పరిటాల రవీంద్ర 20 వ వర్ధంతి సందర్భంగా పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం నిర్మించారు.దీంతో ఉపాధ్యాయులు,స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రమణప్ప, ఉపాధ్యాయులు డివి నాయుడు, రామాంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొలసాని చంద్ర, గోనుగుంట్ల సూరి, చంద్ర సేన, సురేష్, రామ్మూర్తి, వెంకట రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఖైదీలు సత్ప్రవర్తన తో మెలగాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ శివ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం కదిరి పట్టణంలోని సబ్ జైలును ఆయన తనిఖీ చేశారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితి, జైలులో వారికి అందుతున్న భోజనం తదితర వాటి గురించి అరా తీశారు. అనంతరం ఖైదీల గదులను, వంట గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమాములో సీనియర్ న్యాయవాదులు నరసింహులు, లింగాల లోకేష్ రెడ్డి, జైలు సూపరింటెండెంట్ వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పెయిన్ బృందానికి స్వాగతం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

స్పెయిన్ దేశస్తులు నిర్వహించిన పదవ అల్ట్రా మరాథాన్ రన్ కార్యక్రమానికి చిగిచెర్ల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆర్ టి టి ఆధ్వర్యంలో స్పెయిన్ దేశస్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం చిగిచెర్ల గ్రామం మీదుగా కొనసాగింది. ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ ప్రమీల, ఏటీఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్తులు తప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ రన్‌లో స్పెయిన్ దేశస్తులు మన్నీలా నుంచి చికిచెర్ల ముష్టూరు మీదుగా బత్తలపల్లికి చేరుకున్నారు.

ఆదర్శనీయుడు నేతాజీ : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రతి ఒక్కరూ నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో ఉన్న నేతాజీ విగ్రహానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతకు దేశ భక్తి నింపిన సుభాష్ చంద్రబోస్ అందరికీ ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా విలువలను పెంపొందించుకోవాలి

కొత్తచెరువు : విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి తెలిపారు. కొత్త చెరువులోని సత్యసాయి కళ్యాణమండపంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు మానవతా విలువలపై వ్యాసరచన పరీక్షలను సత్య సాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రసంశాపత్రాన్ని అందజేశారు. ఇందులో పాల్గొన్న 60 మందికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు వెంకటరమణ, వాణిబాయ్, నూర్జహాన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరత్నం ,ఈశ్వరప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

హిందూపురం : భవిష్యత్ తరాలకు రాష్ట్రమంత్రి నారా లోకేష్ నేతగా నిలువనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పార్టీ జిల్లా అద్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, రూరల్ కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి, బేవినహళ్లి ఆనంద్, రామాంజినమ్మ, బాబా, అన్వర్, అమర్నాథ్ పాల్గొన్నారు.